వేంకటేశ్వరాలయంలో మంత్రి పొన్నం పూజలు

ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 4 : జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఈవో సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

టీజీవో నూతన కార్యవర్గాన్ని అభినందించిన మంత్రి పొన్నం

కొత్తపల్లి, డిసెంబర్ 4 : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మడిపల్లి కాళీచరణ్, అరవిందర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు మంత్రిని కరీంనగర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించగా, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, నాయకులు రాంమోహన్, వెంకటేశ్వరరావు, రామచంద్రారెడ్డి, రాజేశ్వరి, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కరీంనగర్‌లోని టీఎన్జీవో భవన్‌కు వచ్చిన స్టేట్ ఆడిట్ శాఖ రాష్ట్ర సంచాలకుడు ఎం వెంకటేశ్వరరావును టీఎన్జీవో నాయకులు, స్టేట్ ఆడిట్ శాఖ నాయకులు సత్కరించారు.

అంగారిక టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తాం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, సుడా చైర్మన్, కలెక్టర్, తదితరులు

తిమ్మాపూర్, డిసెంబర్ 4: రామకృష్ణకాలనీలోని అంగారిక టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తామని, ఫ్లాట్ల యజమానులు ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం రూ.2కోట్ల సుడా నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. టౌన్‌షిప్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ నిధులతో మొదట మట్టిరోడ్డు పోసి, మరిన్ని నిధులతో రోడ్లను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్‌బాజ్‌పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, టౌన్‌షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘుశంకర్‌రెడ్డి, నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు, లక్ష్మీనారాయణగౌడ్, దావు సంపత్‌రెడ్డి, మాచర్ల అంజయ్యగౌడ్, కొమ్మెర మల్లారెడ్డి, అలువాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామం పేరు లేకపోవడంపై స్థానికుల అభ్యంతరం

అంగారిక టౌన్‌షిప్ రామకృష్ణకాలనీ గ్రామ పరిధిలో ఉండగా.. అధికారులు శిలాఫలకంపై నుస్తులాపూర్ గ్రామం అని ముద్రించడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులను ప్రశ్నించగా.. రెవెన్యూ గ్రామం నుస్తులాపూర్ కావడంతో అలా ముద్రించామని చెప్పారు. దీనిపై స్థానికులు అభ్యంతరం తెలిపారు. అధికారులు కనీస అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

విద్యానగర్, డిసెంబర్ 4 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్‌తో సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న, రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారే పల్లి శ్రీలత, జిల్లా అధ్యక్షురాలు రంగమ్మనేని శారద, ఉపాధ్యక్షురాలు రాజమణి, పద్మ, సత్యలక్ష్మి, రజిత, లక్ష్మి, కార్యదర్శులు భాగ్యలక్ష్మి, లత, ప్రియాంక, శంకరమ్మ, శ్యామల, సదా, పద్మ తదితరుల పాల్గొన్నారు.

ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి జయంతి వేడుకలు

కమాన్‌చౌరస్తా/కరీంనగర్ రూరల్, డిసెంబర్ 4: ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి జయంతి వేడుకలను ఎస్సారార్ కళాశాల కూడలిలోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. అలాగే సీతారాంపూర్‌లోని రెడ్డి హాస్టల్‌లో ఆర్‌బీవీఆర్ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాంరెడ్డికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఇటిక్యాల రాజేందర్ రెడ్డి, మెతుకు సత్యం, ఆర్‌బీవీఆర్ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గన్ను మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, సలహా కమిటీ సభ్యులు పెండ్యాల కేశవ రెడ్డి, భూంపెల్లి రాఘవ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ధ్యావా భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, సంధి తిరుపతి రెడ్డి, బీరెడ్డి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాగేశ్వరిలో ఉత్సాహంగా టెక్నికల్ సింపోసియం

మాస్ డ్యాన్స్ కార్యక్రమంలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

తిమ్మాపూర్, డిసెంబర్ 4: రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం విద్యార్థులు పవర్ క్లబ్ ఆధ్వర్యంలో 'వొల్టిఫై 2కే24' పేరుతో రెండు రోజుల టెక్నికల్ సింపోసియం బుధవారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని విద్యాసంస్థల కార్యదర్శి గంద్ర శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఎల్ఈడీ వర్క్‌షాప్ నిర్వహించారు. నిపుణుడు మల్లేశం ఎల్ఈడీ విద్యుత్ బల్బుల ఆవశ్యకతను తయారీ విధానాన్ని వివరించగా.. విద్యార్థుల బృందాలు స్వయంగా బల్బులను తయారు చేశాయి. అనంతరం పలు కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన మాస్ డ్యాన్స్ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఇన్‌చార్జిలు చంద్రమౌళి, రమేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

ప్రభాకర్‌రావు

రాంనగర్, డిసెంబర్ 4: నగరంలోని కోతిరాంపూర్‌కు చెందిన వృద్ధుడు గత నెల 29న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. కోతిరాంపూర్‌కు చెందిన పెంచాల ప్రభాకర్‌రావుకు వల్లంపాడు గ్రామంలో భూమి విషయంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ విషయమై ఫిర్యాదు చేసేందుకు గత నెల 29న రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో విచారించినా ఆచూకీ లభ్యం కాలేదు. ప్రభాకర్ రావు భార్య సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

ఇస్కాన్ ఆలయ స్థల కేటాయింపు రద్దు సరికాదు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్

- స్థలం రద్దుపై సీఎం స్పష్టత ఇవ్వాలి
- ఆలయ పనులను అడ్డుకుంటే ఊరుకునేదిలేదు
- రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్

కార్పొరేషన్, డిసెంబర్ 4: కరీంనగర్‌లో ఇస్కాన్ కృష్ణ మందిర నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 3 ఎకరాల స్థలాన్ని కేటాయించగా.. అందులో ఇప్పటికే ఇస్కాన్ సంస్థ నిర్మాణ పనులు కూడా ప్రారంభించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ స్థల కేటాయింపును రద్దు చేస్తూ జీవో జారీ ఇవ్వడం సరికాదని రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో అన్ని మతాలను సమానంగా చూశామని, అన్ని పండుగలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అదే సమయంలో ఇస్కాన్ సంస్థ కృష్ణ మందిర నిర్మాణం కోసం ప్రభుత్వానికి విన్నవించగా అప్పటి సీఎం కేసీఆర్ 3 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. దీంతో ఇస్కాన్ సంస్థ నగరంలో పెద్ద కార్యక్రమాన్ని చేపట్టి దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించిందని తెలిపారు. కాగా, ఇప్పుడు స్థల కేటాయింపును రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఎక్కడికిపోతే అక్కడి దేవుళ్లపై ప్రమాణాలు చేసిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఓ దేవుడి ఆలయానికి ఇచ్చిన స్థలాన్ని ఎందుకు రద్దు చేశారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థల కేటాయింపును రద్దు చేస్తూ ఇచ్చిన జీవో నంబర్ 4997ను వెంటనే రద్దు చేయాలన్నారు. దేవాలయ నిర్మాణం కోసం మొదలైన పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీఆర్ఎస్‌పై కోపం ఉంటే రాజకీయంగా చూసుకోవాలని, కానీ దేవుళ్ల ఆలయానికి ఇచ్చిన భూమిని రద్దు చేయడం పద్ధతి కాదన్నారు. బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల అక్రమాలను బయటపెడుతున్నారన్న కక్షతో, ఆయనపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులకు అక్రమ కేసులు, జైళ్లు కొత్త కాదన్నారు. ఈ కేసులకు భయపడేది లేదన్నారు. ఎంతవరకైనా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పెండ్యాల మహేశ్‌కుమార్, కెమసారం తిరుపతి, అనిల్, రామకృష్ణ పాల్గొన్నారు.

కౌలు రైతులకు ఇచ్చిన హామీల అమలేది?

జమ్మికుంట, డిసెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో తలపెట్టిన కౌలు రైతుల ప్రజాదర్బార్‌కు జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామం నుంచి 10 మంది, ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామం నుంచి 10 మంది కౌలు రైతులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోవడంపై ఇందిరాపార్కు వద్ద ప్రజాదర్బార్, ధర్నాలో పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ కౌలు రైతుల కో ఆర్డినేటర్‌లు ముక్క ఐలయ్య, సామ్రాజ్యం, సదానందం, సమ్మయ్య, రామకృష్ణ, వెంకటేశ్, రమేశ్, శ్రీనివాస్, గట్టయ్య, మహేశ్, అంజి, ఐలయ్య, మధుకర్, కొత్తపల్లి మొగిలి తదితరులు ఉన్నారు.

హిందూ ఐక్యవేదిక నిరసన

మాట్లాడుతున్న హిందూ ఐక్యవేదిక నాయకులు

విద్యానగర్, డిసెంబర్ 4 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం భారీ నిరసన, ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన హిందూ జన సమూహంతో కరీంనగర్‌లోని గోపీకృష్ణ ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభించిన నిరసన ర్యాలీ, నగరంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. అనంతరం కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం పంపించారు. కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రాంకిరణ్, పీ కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో జవాన్‌కు సత్కారం

మానకొండూర్ రూరల్, డిసెంబర్ 4: లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాసజియ్యంగార్ ఆధ్వర్యంలో కేశవపట్నం మండలానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ మార్క కిరణ్ కుమార్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్, విద్యార్థులకు దేశభక్తి, సైనికుల క్రమశిక్షణ, తెగువ, పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, జోసెఫ్, రాము, సుభాషిని, పద్మ, మాధవి, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గంగాధర, డిసెంబర్ 4: మండలంలోని న్యాలకొండపల్లి వద్ద గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న పీసీసీఆర్‌టీ నర్సింగ్, పీజీసీఆర్‌టీ సివిక్స్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికను భర్తీ చేయడానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పూర్ణిమా గౌతమి తెలిపారు. నర్సింగ్ కోసం ఎంఎస్సీ నర్సింగ్ లేదా బీఎస్సీ నర్సింగ్, సివిక్స్‌కు ఎంఏ సివిక్స్, బీఎడ్ చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు రెండు రోజుల్లో కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, డిసెంబర్ 4: నగరంలో లైన్ మెయింటనెన్స్, విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున గురువారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2ఏడీఈ లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సంతోష్ నగర్, శ్రీహరి నగర్, కుర్మవాడ, గణేశ్ నగర్, పీటీసీ, డెయిరీ, బుల్ స్టేషన్, కాంగ్రెస్ భవన్ ఏరియా, శ్రీనగర్ కాలనీ, రామచంద్రపూర్ కాలనీ, సాయిబాబా టెంపుల్, సప్తగిరి కాలనీ, ఏవోస్ కాలనీ, లేక్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

క్షేత్ర పర్యటనలో పాల్గొన్న అద్వైత విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 4: నగరంలోని అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ 3, 4, 5 తరగతుల విద్యార్థుల కోసం వన్ డే కిసాన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా విద్యార్థులు పంటల సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల జీవన విధానం, వారు ఎదుర్కొనే సవాళ్లు, సాగు పద్ధతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, ఇలాంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థుల్లో అనుభవాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తపల్లి, డిసెంబర్ 4 : దివ్యాంగులు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు సూచించారు. కొత్తపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం వికలాంగుల దినోత్సవం నిర్వహించగా, చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నజియా బాబా, ఎంఈవో అబ్దుల్ అజీం, పాఠశాల హెచ్ఎం శ్రీలత, ఉర్దూ మీడియం పాఠశాల హెచ్ఎం ఆవేద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలి

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు

ఇల్లందకుంట, డిసెంబర్ 4: నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ఇల్లందకుంటలో బీజేవైఎం నాయకుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకుడు పవన్ రెడ్డి జగన్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్య భరోసాకార్డు ఇస్తామని చెప్పి మరిచిపోయిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ బీజేవైఎం నాయకులు గోపాల్, రాంబాబు, జగన్‌రెడ్డి, ఉమేశ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 4 : ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతిని భైరవి కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్రాంత ఉపాధ్యాయుడు రాపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇందిరానగర్‌లోని పెన్షనర్స్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవి వైరాగ్యం ప్రభాకర్ హాజరై మాట్లాడారు. అనంతరం గాయకులు రాపర్తి వెంకటేశ్వర్లు, బ్రహ్మానందం, వై చంద్రమౌళి, మిట్టపల్లి శ్రీనివాస్ ఘంటసాల పాడిన గీతాలను ఆలపించారు. ఇక్కడ రామచంద్రరావు, బి. నరేందర్, జీవీ మనోహర్ కుమార్, పొలాస రామచంద్రం, ఏ శ్రీధర్ రావు, నారాయణ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వరమాధురి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

వావిలాలపల్లిలోని స్వరమాధురి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘంటసాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆలపించిన మధుర గీతాలను వంగ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి రాజ్ కుమార్, పీవీఎస్ఎస్ శర్మ, కరుణాకర్, జితేందర్ రావు, దుర్గా ప్రసాద్, తదితరులు ఆలపించారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శి సాన వేణు, బెజ్జెంకి రామబ్రహ్మం, పీవీ రామకృష్ణ, పట్టెం ఉమేందర్, శ్రీరామోజు కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

పారమిత విద్యార్థుల ప్రతిభ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 4: ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినాన్ని పురస్కరించుకొని నగరంలోని రాజీవ్ గాంధీ డీర్ పార్క్‌లో 'పర్యావరణ పరిరక్షణ' అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్‌కు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. పోటీల్లో కే శ్రీ హర్ష మొదటి బహుమతి, కే నాని రెండో బహుమతి, సూర్యతేజ మూడో బహుమతి గెలుపొందారు. వీరికి డీఎఫ్‌వో సీహెచ్ బాలమణి బహుమతులు ప్రదానం చేశారు.

మాంటిస్సోరి విద్యార్థులకు అభినందన

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 4: పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు నిమ్మటూరి మిథున, మాటూరి అవిఘ్న ఈనెల 8 నుంచి 14 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండుసర్‌లో జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక కాగా, బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారిని అకాడమిక్ డైరెక్టర్ విష్ణుమహంతి భరత్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతాషాజు, డైరెక్టర్స్ షాజూ థామస్, గంద్ర సుధాకర్ రెడ్డి, నూకల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్‌కు ఆదర్శ విద్యార్థిని

శంకరపట్నం, డిసెంబర్ 4: ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని తాళ్ల జయశ్రీ పాల్గొని జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమానికి ఎంపికవగా, బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, సైన్స్ ఉపాధ్యాయుడు మధుకర్, రాజు, సతీశ్ కుమార్, శివ శంకర్, వనజ మెమోంటో అందించి అభినందించారు.

బీమా నగదు అందజేత

తిమ్మాపూర్, డిసెంబర్ 4: నుస్తులాపూర్ గ్రామంలో శ్రీసాయిపురుషుల పొదుపు సహకార సంఘం సభ్యుడు అలువాల మల్లేశం ఇటీవల మరణించగా, బుధవారం బాధిత కుటుంబానికి సంఘం నుంచి మంజూరైన బీమా నగదును అందజేశారు. బీమా, బోనస్, పొదుపులతో పాటు సామూహిక నిధి నుంచి మంజూరైన రూ.41వేలను నుస్తులాపూర్ సమితి అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొంటు రవీందర్, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గంగాధర, డిసెంబర్ 4: మండలంలోని గర్శకుర్తికి కొత్తపల్లి మండలం ఖాజీపూర్ నుంచి ఇసుకను అక్రమంగా తీసుకువస్తున్న ట్రాక్టర్లను బుధవారం పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు కొమ్మూరు ఉదయ్, ఇల్లందుల అరుణ్‌కుమార్, ట్రాక్టర్ యజమానులు ఇల్లందుల సతీశ్, దాసరపు వెంకటేశ్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

మహాసభలను విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, డిసెంబర్ 4: హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవనంలో జనవరి 5,6,7 తేదీల్లో నిర్వహించనున్న ఆల్ ఇండియా దళిత రైట్స్ మూవ్‌మెంట్ 2 జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. నగరంలోని సంఘ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవనంలో బుధవారం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, మల్లేశ్, కొమురయ్య పాల్గొన్నారు.

14 న జాతీయ లోక్ అదాలత్

మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్

కోర్టుచౌరస్తా, డిసెంబర్ 4: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేశ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన 1374 కేసులు గుర్తించామని, వాటిలోని 1095 కేసుల్లో కక్షిదారులకు నోటీసులు పంపించామని తెలిపారు. నోటీసులు అందుకున్న వారు లోక్ అదాలత్‌కు హాజరై కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

మెడికల్ కాలేజీని తనిఖీ చేసిన డీఎంఈ

మెడికల్ కాలేజీని తనిఖీ చేస్తున్న డీఎంఈ వాణి

విద్యానగర్, డిసెంబర్ 4 : కొత్తపల్లిలోని ప్రభుత్వ వైద్య కళాశాలను బుధవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది కనిపించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు పరిశు